తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
27 అక్టోబర్ 2025
పేజీలు : 08





## బాలసదనము నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**నస్పూర్(జనంసాక్షి):** మండల కేంద్రం లోని బాలసదనము భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదివారం భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించిన సందర్భంగా అధికారులకు సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ బాలల పరిరక్షణ,ఆశ్రయం కొరకు ప్రభుత్వం మిషన్ వాత్సల్య అంచన నిధులతో బాలసదనము భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు.అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ గుత్తేదారుల సమన్వయంతో నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# పులి వెనక్కి..

## వస్తున్న పులులు ఎందుకు ఉండడం లేదు?

- అడవులు, వాటి ఆవాసాలు లేకపోవడమే కారణమా?
- తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పులుల రాక
- శీతాకాలంలో జిల్లా అడవులపై పులుల చూపు!
- ఒకటీ రెండు రోజులు ఉండి తిరిగి సొంత గూటికి పయనం

వార్త మెయిన్ 3లో



## కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై

# తిరుగుబాటుకు సిద్ధం కావాలి

- ఎన్నికల ముందు కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**ములుగు/వెంకటాపూర్, అక్టోబర్ 26(జనం సాక్షి):** ఆదివారం రోజున వెంకటాపూర్(రామప్ప) మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో బండి నరసయ్య అధ్యక్షతన జరిగిన ఏఐటీయూసీ వెంకటాపూర్ మండల మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించి మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన ఆవిర్భవించిన ఏఐటీయూసీ 105 సంవత్సరాలు దాటుకొని అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కార్పోరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా ఉండే విధంగా నాలుగు కోడ్స్ గా కుదించిన కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు స్విస్ బ్యాంకులో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు అందిస్తామని చెప్పిన వాగ్దానం ఏమైంది అన్నారు.అలాగే కార్మిక వర్గానికి సుప్రీంకోర్టు నిర్ణయించిన ప్రకారంగా సమాన పనికి సమాన వేతనాలు ఎందుకు చెల్లించడం లేదు అన్నారు.మధ్యాహ్న భోజన వంట కార్మికుల కైతే కేవలం నెలకు రూపాయలు 600 మాత్రమే చెల్లిస్తూ శ్రమ దోపిడీకి గురిచేస్తుంది అన్నారు.అలాగే అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అందిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలలో ఎన్ని కోట్ల ఉద్యోగాలు ఇచ్చిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దానితో పాటు అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ప్రైవేటుపరం చేసి భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం చేస్తుంది అన్నారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక వర్గానికి అధికారంలోకి రాగానే కనీస వేతనాలు అందిస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయడం లేదు అన్నారు. కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్,థర్డ్ పార్టీ విధానం విరమించుకొని,అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్ల అందరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,భవన నిర్మాణ సంక్షేమ బోర్డును తిరిగి ప్రభుత్వం ద్వారానే నిర్వహించాలని డిమాండ్ చేశారు.అధికారంలోకి రాగానే ఆటో డ్రైవర్లకు చెల్లిస్తామన్న డబ్బులు, ఇప్పటికీ చెల్లించడం లేదు అన్నారు. పాఠశాల మధ్యాహ్న భోజన వంట కార్మికులకు రూపాయలు 10000 చెల్లిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని, పాఠశాలలలో స్కావెంజర్లుగా పనిచేస్తున్న కార్మికులకు 10,000 వేతనాలు చెల్లిస్తూ నేరుగా వారి ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.రెండవ ఏఎన్ఎంలు, అంగన్వాడి,ఆశ,కార్యకర్తలను రెగ్యులర్ చేయాలని కనీస వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు.ట్రాక్టర్, ఆటో, రంగాల్లో పనిచేస్తున్న డ్రైవర్లు,అందరికీ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కనీస వేతనాలు సాధించుకోవడం కోసం అన్ని రంగాల కార్మికులు,ఐకమత్యంతో సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్నవారు హమాలీ కార్మిక సంఘం జిల్లా నాయకులు గాలి సమ్మయ్య,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేందర్,మధ్యాహ్న భోజన వంట కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, స్కావెంజర్స్ యూనియన్ జిల్లా నాయకులు లావణ్య, ట్రాక్టర్ డ్రైవర్స్ యూనియన్ జిల్లా నాయకులు తోట సంపత్,ములుగు, ఏటూరు నాగారం, మంగపేట,వెంకటాపురం, మండల ఏఐటీయూసీ, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు, గుంజే శ్రీనివాస్,పోరెడ్డి ప్రమీల,గడ్డం భారతి, కుడుముల సమ్మక్క,జిల్లా ఉపాధ్యక్షురాలు అజిత, విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి సాగర్, రాధ,రాధిక, స్వరూప, నర్సయ్య, శ్రీనివాస్, స్వరూప, పార్వతి, సుశీల, రామలక్ష్మి, గుర్రం రమేష్, గుర్రం మురళి, దేవేందర్, నర్సయ్య, వీరస్వామి కార్మికులు పాల్గొన్నారు.



## శ్రీ వర్షిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి

- ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి
- బీఎస్పీ డిమాండ్

**భీమదేవరపల్లి, అక్టోబర్ 26 (జనం సాక్షి) :** భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలోని పి.వి. రంగారావు బాలికల గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని శ్రీ వర్షిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటనపై బీఎస్పీ పార్టీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామంలో నివసిస్తున్న వర్షిత తల్లిదండ్రులను వనం తిరుపతి, వనం మమత,వారి కుటుంబాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్,నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రాజు,దువ్వాడ జగన్నాథం తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ జిల్లెలగడ్డ గురుకుల పాఠశాలలో ఇటీవలే విద్యార్థి సాయి చనిపోయిన ఘటన మరవకముందే వంగర గురుకులంలో వర్షిత మృతి జరగడం రాష్ట్ర విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం.మధ్యాహ్న భోజనం కాంట్రాక్టర్ వేధింపులు ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వర్షిత ప్రాణాలు తీసిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారని తెలిపారు. వర్షిత క్లాస్ లీడర్‌గా పలు సార్లు భోజన నాణ్యత వసతి సమస్యలపై ప్రశ్నించిందని తెలిసింది.ఈ కారణం గానే ఆమెను వేధించారనే ఆరోపణలు వస్తున్నాయి.ఈ ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తక్షణమే విచారణ జరిపి,వర్షిత కుటుంబానికి 50 లక్షల నష్టపరిహారం కుటుంబంలోని అర్హుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. తగిన న్యాయం చేయకపోతే బీఎస్పీ పార్టీ పక్షాన పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు వర్షిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు మద్యం దుకాణాలకు డ్రా

- ఎక్సైంజి సీఐ నరేష్ రెడ్డి



**నర్సంపేట. అక్టోబర్ 26 (జనంసాక్షి):** నర్సంపేట నియోజకవర్గంలోని వివి ధ మండలాలలో మద్యం డ్రా ఏ 4 దుకాణాలు . సోమవారం ఉదయం 11 గంటలకు ఉర్సు గుట్టలో. నాని గార్డెన్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లాటరీ తీయబడునని దరఖాస్తారులు ఉదయం 9 గంటలలోపు ఎంట్రీ పాస్‌తో హాజరు కాగల రని ఎక్సైంజి సీఐ నరేష్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# అకాల వర్షాలకు నెలకొరిగిన వరి



**బెల్లంపల్లి, అక్టోబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గంలో శనివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి వరి పంట నెలకొరిగింది. ఆరుగాలం కష్టించి కంటి పాపలా కాపాడుకున్న వరి పంట శనివారం రాత్రి కురిసిన అకాల భారీ వర్షానికి నెలకొరగడంతో రైతుల ఆశలు ఆవిరయ్యాయి. కష్టాల సాగులో నష్టాల బాట తప్పడం లేదని, చేతికి అందివచ్చే సమయంలో పంట నెలకొరిగి పంట నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల, బిమిని, కన్నెపల్లి, వేమనపల్లి, తాండూర్, కాసిపేట, బెల్లంపల్లి మండలాల్లో వందలాది ఎకరాల్లో వరి పంట నెలకొరిగి పంట నష్టం జరిగింది. ప్రభుత్వం స్పందించి పంట నష్టం అంచనా వేసి పరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం ఢీకొని ఇద్దరు మృతి



**నెరడిగొండ అక్టోబర్26 (జనం సాక్షి):** మండలంలోని అరెపల్లి గ్రామ సమీ పంలో ఆగివున్న హెచ్ఆర్ 38ఏడి 7106 నంబర్ గల కంటైనర్ లారీని ద్విచక్ర వాహనం ఢీకొని ఇరువురు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఆదివారం రోజున స్థానిక ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ తెలిపిన వివరాల మేరకు మండలంలోఆరేపల్లి నుండి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఒక ఐషర్ కంటైనర్ లారీ ముందు ఎడమ టైరు పగలడం వలన రోడ్డుపై ఆగిపోయింది. ?ఆదివారం రాత్రి అదే సమయంలో ఒక ద్విచక్ర వాహనం వెనుక నుండి ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మండలంలోని లింగట్ల గ్రామా నికి చెందిన వారు ద్విచక్ర వాహనం నడుపుతున్న ఆత్రం ధర్మ అక్కడికక్కడే మరణించారు. వెనుక కూర్చున్న గణేష్ తీవ్రంగా గాయపడగా, అతన్ని నిర్మల్ ఆసుపత్రికి తరలించారు అయితే అక్కడ చికిత్స పొందుతూ మరణిం చారని ఎస్ఐ పేర్కొన్నారు.

# మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ టౌన్, అక్టోబర్ 26, (జనంసాక్షి):** ప్రధాని నరేంద్రమోదీ 127 వ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి వీక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడిసెమ్మ రాజు పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, పట్టణ, మండల బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**టేకుమట్ల అక్టోబర్ 26 (జనంసాక్షి):** టేకుమట్ల మండలంలో ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పరామర్శించిన వారి వివరాలు. రామకిష్టాపూర్ (టి) గ్రామ వాస్తవ్యులు కీ.శే అంబీర్ స్వరూప కుటుంబ సభ్యులను.. టేకుమట్ల వాస్తవ్యులు కీ.శే మాచర్ల రమణయ్య కుటుంబ సభ్యులను. ఆరెపల్లి గ్రామ వాస్తవ్యులు సీనియర్ నాయకులు, పోతుగంటి వసంతరావు తండ్రి కీ.శే పోతుగంటి లింగారావు కుటుంబ సభ్యులను. గర్మిళ్లపల్లి గ్రామ వాస్తవ్యులు,సీనియర్ నాయకులు పెర్కారి నర్సింగరావు మాతృమూర్తి కీ.శే పెర్కారి కౌసల్య కుటుంబ సభ్యులను. పరామర్శించి ఓదార్చారు అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులు ఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు మృతుల కుటుంబ సభ్యులకు టిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ముఖ్య నాయకులు ఆది రఘు, బందెల నరేష్, నేరెళ్ల శ్రీనివాస్, ఉద్దమారి మహేష్ మారం లింగారెడ్డి, కొండ్ర ఓదెలు, నల్లబెల్లి రవీందర్, దొడ్ల కోటేశ్వర్,గువ్వాడి లక్ష్మణ్,శ్రీధర్ రెడ్డి, అన్నయ్య, మహేందర్,పసరగొండ లక్ష్మణ్, బాబు రావు, గువ్వాడి శివ ,సంపత్, శ్రీనివాస్, సాంబశివరావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మిక హక్కులను హరిస్తున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం

- సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు యాటల సోమన్న

**బచ్చన్నపేట అక్టోబర్ 26 (జనంసాక్షి):** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలు సంఘటిత, అసంఘటిత కార్మికులకు గొడ్డలి పెట్టు అని సీఐటీయూ రాష్ట్ర యాటల సోమన్న అన్నారు. మండల కేంద్రంలోని గెస్ట్ హౌస్‌లో ఎర్ర మమత, ఎర్ర కనకయ్య ల అధ్యక్షతన సీఐటీయూ 7వ మహాసభలు ఆదివారం జరిగాయి. ఈ మహాసభకు సోమన్న ముఖ్యతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అమలుచేస్తూ సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల హక్కులను హరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో భాగంగానే కార్మికుల పని గంటలను పెంచారని తెలిపారు. మోడీ ప్రభుత్వానికి కులం, మతంపై రాజకీయాలు తప్ప.. కార్మికుల సంక్షేమం ఏ మాత్రం పట్టదని విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి రానున్న రోజుల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని పునరుద్ఘాటించారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రూ.26 వేలు కనీస వేతనాలు ఇవ్వాలని, సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, రానున్న పోరాటాల్లో అన్ని రంగాల కార్మికులందరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో లో రైతు సంఘం కార్యదర్శి బెల్లకొండ వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాండ్ర ఆనందంలు ప్రసంగించారు. అనంతరం మండల కన్వీనర్ గా అన్నబోయిన రాజు, కమిటీ సభ్యులుగా ఎర్ర కనుకయ్య, నిలిగొండ కొమురయ్య, మానేపల్లి భిక్షపతి, బుర్రి సుధాకర్, ఎర్ర మమత, కొలుగూరి రాజమణి, గంధమల్ల స్వామి, లక్ష్మణ్, బవండ్లపల్లి పెంటయ్య, గంధమల్ల క్రిష్టయ్య, బైరగొని అంజుం లను నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం

**బెల్లంపల్లి, అక్టోబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆదివారం అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 353వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమానికి పూర్తిస్థాయి దాత లేకపోవడంతో అమ్మఒడి శాశ్వత దాతలు పైడాకుల శ్రీధర్ 500/–, ముల్కల చంద్రయ్య 500/–, గొర్ల శ్రీనివాస్ 1500/–, మేరుగు శ్రీనివాస్ 2000/–, ఎండీ రెహానా 500/–, పార్వతి సునీల్ 500/–, గోడిశెల తిరుపతి 500/–, చంద్రయ్య పేపర్ ప్లేట్లు ఉచితంగా అందజేశారు. వీరందరి సహకారంతో అన్నదాన కార్యక్రమము నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ, గన్నెవరం తిరుమల చారి, మేడిపల్లి రమేష్, చందుపట్ల లింగమూర్తి, డాక్టర్ వడ్లకొండ దశరథం, కొల్లాపూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.



# శివలింగాపూర్‌లో సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రి ప్రారంభం



**చెన్నూర్ రూరల్ అక్టోబర్ 26 (జనంసాక్షి):** నేటి సమాజం ఆరోగ్యారీత్యా ఎలాంటి వ్యాధులకైనా ప్రకృతి వైద్యాన్ని అలవార్చుకుంటే ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని పెద్దపెల్లి ఎంపీ వంశీక్రిష్ణ అన్నారు. చెన్నూరు మండలం శివలింగపూర్ గ్రామంలో సత్వ ప్రకృతి వైద్య ఆసుపత్రి ని ఎంపీ వంశీ క్రిష్ణ ప్రారభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతంలో ప్రకృతివైద్య సేవలు అందించేందుకు యాజమాన్యం కృషి చేయడం హర్షానియమన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు ప్రకృతి వైద్య సేవలు వినియోగించుకుంటే మనుగడ సాధించవచ్చు అన్నారు. అనంతరం స్థానిక మధునపు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## నవంబర్ 01న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- మడిపల్లి శ్యాంబాబు మాదిగ

**టేకుమట్ల అక్టోబర్ 26 (జనంసాక్షి):** సుప్రీం కోర్టు న్యాయ మూర్తిపై దాడికి నిరసనగా నవంబర్ 1వ తేదిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులందరూ కలిసి కట్టుగా పనిచేసే చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ మడిపల్లి శ్యాంబాబు మాదిగ డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు సీజెపై దాడి అంటే భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నాం ప్రజలందరూ ప్రజా స్వామిక వాదులందరు ముక్త కంఠంతో సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గావాయి ఫోటో మాస్క్ ధరించి నిరసన ప్లకార్డ్ తో తరలి రావాలని అయన పిలుపునిచ్చారు. టేకుమట్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల అత్యవసర మండల కమిటీ సమావేశం ఈ సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రేణిగుంట్ల శంకర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించగా సమావేశం ముఖ్య అతిథులుగా మడిపల్లి శ్యాంబాబు మాదిగ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు హాజరై మాట్లాడుతూ .. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి గవాయ్ పై జరిగిన దాడి భారత రాజ్యాంగం పై జరిగిన దాడిగా భావిస్తున్నామని సనాతన ధర్మం పేరిట ఒక ఉగ్రవాది అవమానకరమైన రీతిలో సీజె పై పాదరక్ష విసరడం సభ్య సమాజం



తలదించుకునే అంశం అని సనాతన ధర్మాన్ని మోస్తున్నాం అని చెప్పే దుర్మార్గ మతోన్మాదుల చర్యలను తిప్పికొట్టెందుకు భారత సమాజం సిద్ధం కావాలని అన్నారు. అందులో భాగంగా నవంబర్ 1వ తేదీన ఎమ్మార్పీ ఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఛలో హైదరాబాద్ నిరసన కార్యక్రమం కు పిలుపునిచ్చారు కావునా టేకుమట్ల మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా స్వామిక వాదులు పెద్దఎత్తున తరలి రావాలని టేకుమట్ల మండలం నుండి వందల మంది జస్టిస్ గావాయి ఫోటో మాస్క్ లు నిరసన ప్లకార్డ్ లు ధరంచి ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : కూర సురేందర్ రెడ్డి

**టేకుమట్ల అక్టోబర్ 26 (జనంసాక్షి):** టేకుమట్ల మ ండలంలో ఈ సంవత్సరం వర్షాకాలం కొంత ముందుగా ప్రారంభమై, తరువాత సరైన వర్షాలు కురు వక,మళ్ళీ ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తూ,దసరా పండుగ తరువాత ఆగిపోవాల్సిన వర్షాలు, దీపావళి తరువాత కూడా వర్షాలు కురుస్తున్నాయి. ఈ సంవత్సరం వర్షపాతంలోని తీవ్రమైన ఒడుదుడుకుల వల్ల, భూపాలపల్లి జిల్లా రైతాంగం చాలా నష్టపోతున్నది. మొదట్లో పత్తి పంట నీటి ఎద్దడికి గురై,తరువాత అధిక వర్షపాతం వల్ల, మొక్కలు ఎర్రబడి దిగుబడి తగ్గిపోయింది. అలాగే వచ్చిన కొద్దిపాటి దిగుబడి కూడా ఏరడానికి వీలు లేకుం డా ఎడతెగని వర్షాలు కురుస్తున్నాయి. మొదట్లో వర్షాలు సరిపడా కురువక,వరి నాట్లు కూడా ఆలస్యం జరిగింది. ఆ కారణంగా వరిలో గొట్టం పెట్టడం ఎక్కువ జరిగింది. పిలకలు వేసాయి కానీ, అవి కంకులు వెయ్యదు.దాన్ని గొట్టం పెట్టడం అంటారు. అలాగే మొక్కజొన్న కూడా మొదట్లో నీటి ఎద్దడికి గురై, తరువాత అధిక వర్షపాతం వల్ల చాలా వరకు దెబ్బతిన్నది. జిల్లాలో ప్రధానంగా సాగు అవుతున్న మూడు పంటలు తీవ్రంగా నష్టాన్ని చవిచూస్తున్నాయి .రైతులకు పెట్టిన పెట్టుబడి వచ్చే పరిస్థితులు లేవు. రైతుల పరిస్థితి ఇలా ఉంటే కౌలు రైతుల పరిస్థితి మరింత అధ్వా న్నంగా మారుతున్నది. రైతులను కౌలు రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు విధంగా ఆదుకో వాలని, జిల్లా బిజెపి పార్టీ తరపున డిమాండ్ చేస్తు



న్నామని ఆయన తెలియజేశారు.

## మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, అక్టోబర్ 26 (జనంసాక్షి):** పరకాల పట్టణ కేంద్రంలోని పశువుల మైదానంలో నవంబర్ 3 సోమవారం రోజున నిర్వహించనున్న కార్తిక మాస మహా రుద్ర యాగ ఏర్పాట్లను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం రోజున పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, నిర్వాహకులు, సేవా సంస్థల ప్రతినిధులతో ఏర్పాట్లపై సమీక్షించారు. అనంతరం యాగ శాల, భక్తుల వసతి, పార్కింగ్, తాగునీటి వంటి సదుపాయాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.యాగం ఘనంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అవసరమైన సహకారాలు అందజేస్తానని అన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ మహారుద్రయాగ మహెూత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అలాగే పరకాల పట్టణానికి చెందిన శ్రీ భవాని కుంకుమేశ్వరాలయా నికి చెందిన భూమిపై గత కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న ఆక్రమణ యత్నాలకు తాజాగా ముగింపు పలికింది అని అన్నారు.భూమి సర్వే నంబర్ 991 లోని 4.11 ఎకరాల భూమి దేవస్థానానికి చెందినదని ప్రభుత్వం అధికారం గా ప్రకటించింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కే. నారాయణ, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, కుంకుమేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ కొలగూరీ రాజేశ్వరరావు, రుద్రయాగ సమితి అధ్యక్షుడు ఎర్ర లక్ష్మన్న, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ,గందె రవి, ఆముదాలపల్లి అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా లక్ష్మణ్ ఎన్నిక

- మండల యూత్ అధ్యక్షులు గడ్డం క్రాంతి

**మల్హార్,అక్టోబర్ 26 (జనంసాక్షి):** మండలం లోని పెద్ద తూండ్ల గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటి ఎన్నిక చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్ సూచనల మేరకు మలహార్ రావు మండలం పెద్ద తూండ్ల గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం క్రాంతి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ పెద్ద తూండ్ల గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.పెద్దతూండ్ల యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులు మద్దుల లక్ష్మణ్,ఉపాధ్యక్షులు అడ్డూరి శివ,ప్రధాన కార్యదర్శి జక్కుల రవితేజ, మంత్రి అక్షయ్, కార్యదర్శి బొబ్బిలి వినయ్, బియ్యని విష్ణు, కోశాధికారి,జంగ రాజశేఖర్,అధికార ప్రతినిధి ఓరుగంటి నాగరాజు, ప్రచార కమిటీ కన్వీనర్ గిట్ల విద్యసాగర్ రెడ్డి,లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మలహల్ రావు, ప్యాక్స్ ఛైర్మెన్ ఇప్ప మొండయ్య,ఆడువాల పల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, నర్సింగరావు,జక్కుల వెంకట స్వామి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా రజనీకాంత్



**చిట్యాల, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా చింతల రజనీ కాంత్ ను నియ మించినట్లు రాష్ట్ర సంఘం కన్వీనర్ పుచ్చకాయల కృష్ణారెడ్డి తెలిపారు. జయశంకర్ భూపాల పల్లి జిల్లా, చిట్యాల మండలం, కైలాపూర్ గ్రామానికి చెందిన రజనీకాంత్ రైతు సమస్యల ను వెలుగులోకి తీసుకువస్తూ, రైతు వ్యతిరేక విధానాలను ఖండిస్తున్నందుకుగాను ఈనెల 25న జనగామలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు, ప్రతినిధుల సదస్సులో సంఘం రాష్ట్ర కో కన్వీనర్ గా ప్రకటించినట్లు తెలి పారు. అనంతరం రజినీకాంత్ మాట్లాడుతూ తన పైన నమ్మకంతో సం ఘంలో రాష్ట్రస్థాయి పదవిని అప్పగించినందుకు రాష్ట్ర కమిటీ కన్వీనర్ కు, ప్రతినిధులు మోఢ శోభన్, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ వారికి న్యాయం జరిగేంతవరకు కృషి చేస్తానని అన్నారు. అనంతరం స్వామి నా థన్ సిఫార్సుల మేరకు పత్తి మద్దతు ధర రూ.10,075 లను ప్రకటిం చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడు జరిగే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

- నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్

**చెన్నారావుపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి):** నేడు సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని నేషనల్ ఉమెన్ రైట్స్ కమిటీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగెం రమేష్ అన్నారు. ఆదివారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నర్సంపేట డివిజన్ పోలీస్ వారి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని మాదన్నపేట రోడ్డులో ఉన్న నర్సంపేట సిటిజన్ క్లబ్ లో రక్తదాన శిబిరం కార్యక్రమం జరుగుతుందన్నారు. కావున నర్సంపేట డివిజన్లోని అన్ని గ్రామాల యువజన సంఘాలు, ప్రజా సంఘాలు, యువకులు, మహిళా సంఘాల వారు పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం



**బెల్లంపల్లి, అక్టోబర్ 26, (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బాలల హక్కుల ప్రజా వేదిక ఆధ్వర్యంలో నవంబర్ 14 బాలల దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 14 సంవత్సరాల వయసుగల విద్యార్థులకు 33 రంగాలలో ప్రతిభ కలిగిన వారికి రాష్ట్రస్థాయి బాలమిత్ర అవార్డులు ప్రధానం చేస్తున్నట్టు బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్రబోస్ తెలిపారు. దేశభక్తి పాటలు, భరతనాట్యం, గిటార్, కీబోర్డు ప్లేయింగ్, ఫ్లూటు, పర్వతాహెూరణ, యోగా, చిత్రలేఖనం, కార్టూన్స్, కవిత్వ ం, జానపద నృత్యం, జానపద పాటలు, మిమిక్రీ, మ్యాజిక్, సైకిలింగ్, వాలీబాల్, కబడ్డీ, కోకో, బ్యాట్మెంటన్, చెస్, ఫుట్బాల్, రన్నింగ్, జాతీయ సమైక్యత శిబిరం, బతుకమ్మ, స్విమ్మింగ్, బాస్కెట్బాల్, స్కిటింగ్, టెన్నిస్, అర్చరి రంగాలలో నైపుణ్యం గల విద్యార్థులకు వారి వద్ద ఉన్న మెరిట్ సర్టిఫికెట్లు ఆధారంగా బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్రస్థాయిలో బాలమిత్ర అవార్డులు ఇవ్వనున్నట్టు ఆయన తెలిపా రు. దరఖాస్తులు నవంబర్ 5 సాయంత్రం ఐదు గంటల వరకు స్వీకరిం చబడతాయని వివరించారు. వలస సుభాష్ చంద్ర బోస్, రాష్ట్ర అధ్యక్షులు బాలల హక్కుల ప్రజా వేదిక, ఇంటి నెంబర్ 2-92 గ్రామము, కూరెల్ల. మండలం కోహెడ. జిల్లా సిద్దిపేట, పిన్ నెంబర్ 505473 చిరునామాకు పంపించాలన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత



**బెల్లంపల్లి, అక్టోబర్ 26, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండలం రేచిని సమీప వాగుల నుంచి ఆదివారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న అయిదు ట్రాక్టర్లను మైనింగ్ సిబ్బంది పట్టుకొని తాండూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తాండూర్ మండలంలోని రేపల్లె వాడ వద్ద గల ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుకు అక్రమంగా ఇసుక తరలిస్తున్నారనే సమాచారం మేరకు మైనింగ్ ఏడి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అయిదు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ తరలించినట్లు మైనింగ్ సిబ్బంది సురేష్ తెలిపారు. అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన

## ఆర్యవైశ్య సంఘం నాయకులు



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలోని శివునిపెల్లి లో మాధురి ఫెర్టిలైజర్స్ యజమాని నూక రమేష్ మాతృ మూర్తి నూకా అనసూర్య శనివారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న జనగామ జిల్లా ఫెర్టి లైజర్స్ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య, జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు తెల్లాకుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, జోన్ చైర్మన్ పడకంటి రవీంద్ర, స్టేషన్ఘన్పూర్ మండల మాజీ అధ్యక్షులు నాగ బండివెంకట రామ నర్సయ్య, జనగామ జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు పాల్గొన్నారు.

# నేడు వైన్ షాప్ దరఖాస్తుదారులు

## ఎంట్రీ పాస్తో హాజరు కావాలి

### ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బాస్కర్ రావు



**స్టేషన్ ఘన్ పూర్ అక్టోబర్ 26 (జనంసాక్షి) :** నేడు సోమవారం 27న వైన్ షాప్ దరఖాస్తుదారులు జనగామ జిల్లాలో పెంబర్తి నందన గార్డెన్స్ లో ఆథరైజ్డ్ పర్సన్స్ వారి ఎంట్రీ పాస్ తో ఉదయం 9 గంటలకు హాజరు కావాలని ప్రోహి బిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ బాస్కర్ రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ జనగామ జిల్లాలో వైన్ షాపుల కొరకు దరఖాస్తు చేసు కున్న అభ్యర్థులకు 27 సోమవారం రోజున నందన గార్డెన్స్, పెంబర్తి, హైదరాబాద్ రోడ్డు, జనగాం నందు హాజరు కావాలని, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో డ్రా నిర్వహించడం జరుగు తుందని కావున దరఖాస్తుదారులు ఎంట్రీ పాస్ తో హాజరుకావాలని కోరారు. ఈకార్యక్రమం లో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్ఐ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

## చైర్మన్ గుమ్మడి శ్రీదేవి



**చిట్యాల, అక్టోబర్ 26 (జనంసాక్షి):** మండలంలోని ఆంజనేయ ఆగ్రోస్ కాటన్ మిల్లు లో సీసీఐ పత్తి కొనుగోలు ను ప్రారంభించనట్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గుమ్మడి శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సోమవారం (నేడు) జరిగే సీసీఐ పత్తి కొనుగోలు కేం ద్రానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సీసీఐ ద్వారా పత్తి అమ్ముకునే రైతులు 'కపాస్ కిసాన్' యాప్లో స్లాట్ బుక్ చేసుకుని కొనుగోలు కేంద్రానికి పత్తి తీసుకొని రావా లన్నారు. పత్తిలో తేమశాతం 8 నుంచి 12 శాతం వరకు ఉండేలా చూసుకోవలని, సమస్యలుంటే 18005995779 లను సంప్రదించాలని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూర్, అక్టోబర్ 26 (జనంసాక్షి):** ఆత్మకూర్ మండలం తిరుమలగిరి గ్రామ వాస్తవ్యులు కన్నబోయిన కోమలత- ఐలయ్య కూతురు భవాని- మహేష్ వివాహ మహొత్సవానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాజస్వామి, పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ నూతన కమిటి ఎన్నిక




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ మజ్దూర్ సంఘ్ బిఎంఎస్ యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా నూతన కమిటీని యూనియన్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఆదివారం ఏరియా యూనియన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ప్రకటించారు. ఏరియా ఉపాధ్యక్షులుగా నీరటి సురేష్,కార్యదర్శిగా కలవైన స్వామి, జాయింట్ సెక్రటరీలుగా మర్కారి క్రాంతి కుమార్,కాంపెల్లి రమేష్,బి సత్యనారాయణ,ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా నామిని వెంకటేష్,మానుగు విజయ్,రమేష్, కోశాధికారిగా ఇందూరి నరేష్ లను ఎన్నుకోవడం జర్గిందని తెలిపారు.అనంతరం యాదగిరి సత్తయ్య మాట్లాడుతూ సింగరేణి సంస్థ ప్రతి సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేసినారు.సంస్థ పరంగా 70శాతం ఉత్పత్తి సంస్థ టర్నోవర్, సంస్థ లాభాలలో కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ,చెమట చుక్కలు ఉన్నాయని, లాభాల వాటలో కాంట్రాక్ట్ కార్మికులను భాగస్వాములను చేయాలని బిఎంఎస్ చేసిన డిమాండ్ మేరకు రూపాయలు 5500 చెల్లించినారని,ఉద్యోగ సామాజిక భద్రత కోసం నిరంతరం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల శ్రమతో సాధించిన ఉత్పత్తి ఉత్పాదకతలో బోనస్ యాక్ట్ 1965 ప్రకారము దీపావళి బోనస్ (పెర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్) కోల్ ఇండియా మాదిరిగా కాంట్రాక్ట్ కార్మికులకు దీపావళి బోనస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు నాతాడి శ్రీధర్ రెడ్డి, కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఐలవేణి శ్రీనివాస్, ఏరియా కార్యదర్శి రాగం రాజేందర్,బొంపల్లి రమేష్,రాజారాం కిరణ్ పాల్గొన్నారు.

# నార్లాపూర్ పరిసర ప్రాంతాల్లో

## పోలీసుల కార్డెన్ సెర్చ్



**ములుగు ప్రతినిధి - తాడ్వాయి, అక్టోబర్ 26 (జనంసాక్షి):** మండలంలోని నార్లపూర్ లో కొత్తగా 2 రోజుల క్రితం ఏర్పాటైన గుడిసెలను కార్డన్ సెర్చ్ చేసిన తాడ్వాయి పోలీసులు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పస్రా సీఐ పి దయాకర్ ఆధ్వర్యంలో అనుమానితులను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా చెక్ చేయడం జరిగింది. మూడు నెలల ముందే మేడారం పరిసర ప్రాంతాలలో గుడిసెలు వేసుకొని ఉండడం జాతకాలు చెప్తామని అమాయక ప్రజలను డబ్బులు తీసుకొని మోసం చేస్తున్నారని సమాచారం మేరకు అందరిని తనిఖీ చేయడం జరిగింది. వీరందరూ కూడా వేములవాడ సిరిసిల్ల మరియు అరండల్ కాలనీ ప్రాంతాలకు చెందినవారు. మేడారం మరియు మేడారం పరిసర ప్రాంతాలలో నేరాల నివారణ కోసం ఇలాంటి ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ సిఐ బండారి కుమార్, తాడ్వాయి, పస్రా ఎస్సైలు మధుకర్, సతీష్, ఆంజనేయులు, ఎర్రయ్య, సిసిఎస్ పోలీసులు, పస్రా, తాడ్వాయి సివిల్ పోలీసులు, పస్రా టిజిఎస్పీ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో

## శ్రీ ధన్వంతరి వేడుకలు



**చిట్యాల, అక్టోబర్ 26 (జనంసాక్షి):** మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల అధ్యక్షులు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి వేడుకలు నిర్వహించగా, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా పాల్గొని శ్రీ ధన్వంతరి ఫోటోకు పూలమాల వేసి దీపం ధూపం నైవేద్యాలతో ధన్వంతరి వేడుకలు సంఘ సభ్యుల తో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము కోశాధికారి తంగళ్ళపల్లి జ్ఞానేం ధర్ స్పోక్ పర్సన్ మురహరి సదానందం ఉపాధ్యక్షులు చెన్న సంపత్ విజ య గిరి నరేష్ గౌరవ సలహాదారులు జంపాల తిరుపతి చిట్యాల టౌన్ మండల నాయకులు తూముల సంజీవ్ తూముల రాజు సూత్రపు భాస్కర్ తూముల నరసింహారావు మేడిపల్లి రమేష్,మాదాసు నాగరాజు, తూముల కుమార్ స్వామి,దేవేందర్,మేడిపల్లి కనకయ్య,జగదీష్ పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

## - వైద్య శిబిరం ఏర్పాటు




**ఏటూరునాగారం,అక్టోబర్ 26 (జనంసాక్షి):** మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ గిరిజన సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాల ములుగు, ఏటూరు నాగారం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి ప్రమీల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాధిక దత్తత గ్రామ మైన చిన్నబోయినపల్లిలో ఏడు రోజుల పాటు నిర్వహించే ఎన్ఎస్ఎస్ శిబి రమును 50మంది విద్యార్థులతో శనివారం ప్రారంబించారు. చిన్నబో యినపల్లి గ్రామ పెద్దల సమక్షంలో మొదటి రోజు లో భాగంగా ఆశ్రమ పాఠశాల నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ అన్మిషా, సిబ్బందితో పాటు కళాశాల ఎన్ఎస్ఎస్ సభ్యులు ఆర్ మంజుల, ఎజ్యోతి, ఎంసుకన్య, ఫిజికల్ డైరెక్టర్ అరుణ, కేర్ టేకర్ సరిత పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

## అంబేద్కర్ యువజన సంఘాలను పటిష్టపరిచాలి

**చెన్నారావుపేట, అక్టోబర్ 26 (జనంసాక్షి):** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే అంబేద్కర్ యువజన సంఘాలను పటిష్టపరిచాలని అంబేద్కర్ యువజన సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి అన్నారు. ఆదివారం మండల శాఖ ఇన్చార్జి నర్మెట్ట యాదగిరి ఆధ్వర్యంలో మండల ఎన్నికల పరిశీలకులు, జిల్లా ఉపాధ్యక్షులు మాదారపు మాణిక్యం అధ్యక్షతన స్థానిక మహిళా సమైక్య సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం(1033/77), వరంగల్ జిల్లా అధ్యక్షులు మాంకాల యాదగిరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క యువజన సంఘం సభ్యులు తప్పనిసరిగా సంఘ ప్రాథమిక సభ్యత్వం కలిగి ఉండాలన్నారు. సభ్యత్వం పొందకుండా సంఘ నిర్మాణం సాధ్యం కాదని, సంఘ భవిష్యత్తు ప్రణాళిక బద్దంగా ఉంటుందని, సంఘ సభ్యత్వం లేకుంటే సభ్యులకు బాధ్యత లేకుండా పోతుందన్నారు. మండల శాఖ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరు సహకరించి అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఆయన ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేయాలన్నారు. అంబేద్కర్ కళలు కన్నా సమాజ నిర్మాణానికి పాటుపడలన్నారు. అనంతరం సంఘ నిర్మాణం భవిష్యత్తు ప్రణాళిక కొరకు కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా నర్మెట్ట యాదగిరి, సాధు నర్సింగరావు, రూపిక శ్రవణ్, కన్నం సందీప్, మంచాల హరీష్ లను ఎన్నుకోవడం జరిగింది.

# నిరంతర శిక్షణలు వైద్యవృత్తికి సాంకేతికతను అందిస్తాయి

- **ఐఎంఏ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె నాగార్జున రెడ్డి**



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 26( జనం సాక్షి) :** నిరంతర శిక్షణలు వైద్యవృత్తికి సాంకేతికతను అందిస్తాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె నాగార్జున రెడ్డి తెలిపారు. ఆదివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో ఉన్న వైద్యులకు సిపిడి నిరంతర వైద్య వృత్తి మీద పునఃచరణ తరగతులు నిర్వహించారు. జ్వరము, దీర్ఘకాలిక వ్యాధుల పైన పునఃశ్చరణ తరగతులకు హాజరైన జిల్లాలోని జూనియర్ వైద్యులకు నిష్ణాతులైన సీనియర్ వైద్యులచే నిరంతరంగా కొనసాగించే సిపిడి పై అవగాహన కల్పించారు. జూనియర్ వైద్యులు తమకు ఉన్న సందేహాలను ఆయా ప్రత్యేకతలు గల సీనియర్ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కె నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వైద్యంలో వస్తున్న సాంకేతిక నైపుణ్యత నూతన పద్ధతుల ద్వారా రోగులకు సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అజిత్ మహమ్మద్, కోశాధికారి డాక్టర్ శంకేశి శిరీష్ కుమార్, ఐఎంఏ సీనియర్ వైద్యులు డాక్టర్ కస్తూరి ప్రమీల, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, సీనియర్ వైద్యులు, జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన వైద్యులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీకి ఎమ్మెల్యే పరామర్శ

**ఆత్మకూర్, అక్టోబర్ 26 (జనం సాక్షి):** ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ళ మాజీ ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీకి ఇటీవల యాక్సిడెంట్ జరగగా వారి స్వగృహంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పరామర్శించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రమాదం ఎలా జరిగిందని ఆరా తీశారు. ఆరోగ్య విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ,మాజీ సర్పంచ్ ఉడుత సంగీత– మహేందర్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ అర్షం అశోక్, ఆత్మకూర్ పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, ముద్దం సాంబయ్య, పరికిరాల వాసు పాల్గొన్నారు.

## బిజెపిలోకి భారీగా చేరికలు

**కాసిపేట అక్టోబర్ 26 (జనంసాక్షి) :** కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామం నుండి ఆదివారం అదాని సిమెంట్ కంపెనీ లోడింగ్ కార్మికులు మరియు యువకులు భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీలో చేరారు. వీరికి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్, జిల్లా అధ్యక్షులు నాగునూరి వెంకటేశ్వర గౌడ్, పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల బిజెపి అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో వీరు పార్టీలో చేరారు. కార్మిక నాయకుడు పొలవేణి పోశన్న మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ కేంద్రంలో చేస్తున్నటువంటి అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవునూరి సంతోష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు బాకీ కిరణ్, నాయకులు కాసాడి రమేష్, రామిల్ల మహేష్, పొలవేణి పర్వతాలు, కోడూరి రమేష్, చిలుక మల్లేష్, సోలా శ్రీనివాస్, కొలవేణి రమేష్, జంగిలీ రాజ్ కుమార్, జాడి లింగయ్య, సంద వేణి సంజీవ్, పవన్, అంజి, రవీందర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు రాకేష్, మహేష్, మైనార్టీ నాయకులు ఎస్కే అనీఫ్, హరీఫ్, గౌస్, జమీర్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు

# మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం




**భీమదేవరపల్లి, అక్టోబర్ 26 (జనం సాక్షి):** తెలంగాణ మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జగిత్యాల జిల్లా గ్లోబల్ హైస్కూల్ ఆవరణలో రాష్ట్ర స్థాయి జనరల్ బాడీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని 33 జిల్లాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పాల్గొన్నారు. హనుమకొండ జిల్లా తరపున జిల్లా అధ్యక్షులు పైడిపల్లి పృధ్వీరాజ్,ప్రధాన కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్,సహాయ కార్యదర్శి బొల్లంపల్లి శ్యాంకుమార్ చంటి తదితరులు హాజరయ్యారు. సమావేశంలో రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడుతూ మాడ్రన్ కబడ్డీ క్రీడ అభివృద్ధికి ఉపాధ్యాయులు క్రీడాకారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్రీడారంగంలో ఎదురవుతున్న సవాళ్లు భవిష్యత్ ప్రణాళికలు కబడ్డీ క్రీడను గ్రామీణ స్థాయికి విస్తరించే మార్గాలపై చర్చించారు. హనుమకొండ జిల్లా ప్రతినిధులు త్వరలో తమ జిల్లాలో కూడా మాడ్రన్ కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించేందుకు రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులను కోరారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# క్షమాపణ అడిగే అర్హత కూడా కల్వకుంట్ల కుటుంబానికి లేదు

**మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు అహ్మద్ ఖాన్**



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 26(జనం సాక్షి):** నిజామాబాద్ లో కల్వకుంట్ల కవిత తమ బి ఆర్ ఎస్ పార్టీపాలనలో తెలంగాణ ఉద్యమకారులకు, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు అన్యాయం చేశామనే విషయాన్ని ప్రస్తావిస్తూ క్షమాపణ కోరింది. కానీ, తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు క్షమాపణ కోరే అర్హతను సైతం కల్వకుంట్ల కుటుంబం ఎప్పుడో కోల్పోయిందనీ మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ ముస్లిం సంఘాల జే.ఏ.సీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అహ్మద్ ఖాన్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1200 మంది పైగా అమరవీరులైతే వాళ్ల కుటుంబాలను ఆదుకోలేదనీ, ఉద్యమకారులు బి.ఆర్.ఎస్. పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ధీనమైన స్థితిలో ఉన్నప్పటికీ, కనీసం మానవీయకోణంలో కూడా చూడకుండా, ఆ కుటుంబాలను రోడ్డుపాలు చేసింది ఈ కల్వకుంట్ల కుటుంబం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన పదేళ్లలోనే ఉద్యమకారుల ఉనికి లేకుండా చేసిన కల్వకుంట్ల కుటుంబాన్ని ఉద్యమకారులు ఎన్నటికీ క్షమించరు. తమకు జరిగిన ద్రోహాన్ని ఉద్యమకారులు జీవితాంతం గుర్తుంచుకుంటారన్నారు. ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు అత్యంత దయనీయ పరిస్థితిలో ఉన్నారనీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం సైతం తెలంగాణ ఉద్యమకారులను ఒక పావులాగా వాడుకొని అధికారంలోకి వచ్చింది కానీ ఉద్యమకారులకు న్యాయం చేయలేకపోయిందన్నారు. కల్వకుంట్ల కవిత తెలంగాణ ఉద్యమకారులను వంచించే పనిలో ఉంది. ఆమె చర్యలను ఉద్యమకారులు గమనిస్తూనే ఉన్నారు. కల్వకుంట్ల కుటుంబం మరోసారి ఉద్యమకారులను తమ స్వార్థానికి వాడుకోకపోవడమే మంచిదన్నారు.

## పేదలకు ఉచిత వైద్య శిబిరాలు గొప్ప వరం

- **పొన్నం రాహుల్ గౌడ్**



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్26 (జనంసాక్షి) :** అకాల వర్షాలు, వాతావరణం సంభవిస్తున్న మార్పులు అలాగే తీసుకునే ఆహారంలో కల్తీ వల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్న నేపథ్యంలో ఆదిత్య సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పొన్నం రాహుల్ గౌడ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని సోఫినగర్ లో ప్రముఖ వైద్యులు ఎమ్మెస్ ఆర్థో సివిల్ సర్జన్ డాక్టర్ ప్రమోద్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ స్వర్ణ రెడ్డి, కార్డియోలాజిస్టు జగన్నాథం లు వైద్య పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అవసరమున్న రోగులకు ఎక్స్రే లాంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించమన్నారు. ఈకార్యక్రమంలో పొన్నం నారాయణ గౌడ్,హాస్పిటల్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్ గౌడ్



**పెద్దవంగర అక్టోబర్ 26(జనం సాక్షి) :** పెద్దవంగర మండలం లో నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన ప్రమోద్ కుమార్.ఆదివారం మండల కేంద్రంలో నూతన ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు వారు మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ అధికమిస్తే శిక్షలు తప్పవాని ప్రజలకు అందుబాటులో ఉంటానని వారు అన్నారు. నూతన ఎస్సై కి స్థానిక పోలీస్ బృందం సుధాకర్, రాజారామ్, ప్రశాంత్, శుభాకాంక్షలు తెలిపారు..

## కటాక్షపురం చెరువు మత్తడి దాటలేక అవస్థలు

- **అధికారుల నిర్లక్ష్యం కాంట్రాక్టర్ కాలయాపన తో అవస్థలు పడుతున్న ప్రజలు**
- **మూడు సంవత్సరాలు సమీపిస్తున్న పూర్తి గాని కటాక్షపురం హై లెవెల్ బ్రిడ్జి....**



**ఆత్మకూర్, అక్టోబర్ 26 (జనం సాక్షి):** వరంగల్ నుండి ఎటూర్ నాగారం రాజమండ్రి భూపాల పట్నం వెళ్లే జాతీయ రహదారి 163 ని ఆనుకొని ఉన్న కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి గుంతలు పడడంతో వాహనదారులు గుంతలో పడి తీవ్ర గాయాల పాలు అవుతున్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కటాక్షపురం పెద్ద చెరువు మత్తడి వద్ద ఎటునాగారం భూపాలపట్నం నుంచి వరంగల్ కు వస్తున్న వాహనాలు, వరంగల్ నుంచి ఎటునాగారం భూపాలపట్నం గుంటూరు రాజమండ్రి వైపు వెళ్తున్న వాహనాలు ఆ గుంతల్లో పడి నిలిచిపోవడంతో మత్తడికి ఇరువైపులా కిలోమీటర్ వరకు వాహనాలు నిలిచిపోయాయి. దీనితో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గుంతల్లో పడ్డ కార్లను బయటకు తీసేందుకు గ్రామస్తుల సహకారాన్ని తీసుకొని బయటకు తోసుకుంటూ వస్తున్నారు. ఎన్నో అవసరాల అత్యవసర పనిమీద వెళుతున్న వాహనదారులకు మత్తడి దాటే సమయంలో గంట నుంచి రెండు గంటల సమయం వృథా అవుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడు నెలల నుంచి నిరంతరాయంగా మత్తడి కొనసాగుతుంది. మత్తడి పై పడ్డ భారీ గుంతలు నీటితో మునిగిపోవడంతో వాహనదారులు గమనించకుండా ఆ గుంతలో పడుతున్నారు. ఇంజనీరింగ్ అధికారులు కానీ కాంట్రాక్టర్ కానీ ఆ గుంతలో కనీసం కంకర పోయడం లేదని వాహనదారులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే మత్తడి పై పడ్డ గుంతలను పూడ్చి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.